01ATP04F_01ATP04F.qxd 04-11-2024 PM 11:28 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 05 నవంబర్ 2024 పేజీలు : 04


# దొంగలతో పోలీసుల దోస్తీ

**- సస్పెన్షన్‌తో మరోసారి వెలుగులోకి అక్రమ బంధం**



**హిందూపురం, నవంబర్ 4 ప్రభాతవార్త**

రక్షకభటులుగా విధులు నిర్వహించాల్సిన కొందరు పోలీసులు సెటిల్‌మెంట్లు, మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, తదితర వాటిలో అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఇప్పటికే హిందూపురం ప్రాంతంలో చెడ్డ పేరు తెచ్చుకోగా తాజాగా దొంగలతో కుమ్మక్కయ్యారన్న విషయం అటు పోలీసు వర్గాలు ఇటు ప్రజల్లో సంచలనం రేకెత్తిస్తోంది. ఈ ఉదంతం వెలుగులోకి రావడంతో రాయలసీమ డిఐజి, జిల్లా ఎస్‌పి దీనిని తీవ్రంగా పరిగణిస్తూ పక్షం రోజులుగా వివిధ కోణాల్లో సమగ్ర విచారణ జరిపిన తరువాత స్థానిక వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు నరేష్, వెంకటరామిరెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇటీవల చిలమత్తూరు మండలం నల్లబొమ్మనహల్లిలో జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో పట్టుబడ్డ నిందితులను విచారించిన సందర్భంలో పోలీసులతో తమకున్న దోస్తీని దొంగలు బయటపెట్టడంతో అక్రమ బంధం బయటపడింది. అంతేకాకుండా హిందూపురంలో పలు పోలీసుస్టేషన్లలో పనిచేసి ప్రస్తుతం పెనుకొండ నియోజకవర్గంలో పనిచేస్తున్న ఒక ఎఎస్‌ఐ, మరికొందరు కానిస్టేబుళ్లపై కూడా కొన్ని రోజుల్లో వేటుపడనుందని సమాచారం. కాగా కొన్నేళ్ల కిందట కూడా స్థానిక వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఐడి పార్టీలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు దొంగలతో మిలాఖత్ అయి అప్పట్లో సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. సామాన్య పౌరుడు తమ సమస్యను చెప్పుకునేందుకు పోలీసుస్టేషన్‌కు వస్తే మాకెంత ఇస్తావని అడిగే దుర్మార్గపు పరిస్థితి ఈ ప్రాంత పోలీసుస్టేషన్లలో నెలకొంది. అభివృద్ధి చెందుతున్న హిందూపురం ప్రాంతంలో నిత్యం దోపిడీలు, దొంగతనాలు కూడా పెరిగిపోతున్నాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీసం ఎఫ్‌ఐఆర్‌లు కూడా నమోదు చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. దొంగతనాలకు పాల్పడే దుండగుల నుండి దొంగ సొమ్మును పంచుకోవడం, అరెస్ట్ చేసే సమయంలో వారిని తప్పించడం, తమ పై అధికారులకు కూడా డబ్బులు పంపాలని చెబుతూ భారీగా కలెక్షన్లు చేయడం పరిపాటిగా మారిందని కొందరు నిజాయితీ పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల కిందట ఇక్కడ డిఎస్‌పిగా పనిచేసి బదిలీపై వెళ్లిన అధికారి కొందరు పోలీసుల నిర్వాకం చూసి, వారికి ఉన్న రాజకీయ పలుకుబడి చూసి ఏమి చేయలేక మనస్థాపానికి గురి కావడం అప్పట్లోనే హాట్ టాఫిక్ అయింది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి ఏజెంట్లుగా మారి వారి మెప్పుకోసం పనిచేస్తూ తమ పోస్టులను భద్రపరుచుకోవడం, లా అండ్ ఆర్డర్‌ను పట్టించుకోకుండా అక్రమార్జన ధ్యేయంగా పనిచేస్తూ పవిత్రమైన పోలీసుశాఖకు మచ్చ తెస్తున్నారు. మరోవైపు దశాబ్దాలుగా హిందూపురం ప్రాంతంలోనే పాతుకపోయిన కొందరు పోలీసులు రాజకీయ పార్టీ నాయకులకు భజనపరులుగా మారి జీతం కంటే గీతంపైనే మక్కువ చూపిస్తూ ఎంతో ఉన్నతమైన పోలీసుశాఖను భ్రష్టు పట్టించారు. ఇప్పటికైనా ప్రక్షాళనకు ఆ శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

# అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి

**- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**- సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అనగానిసత్యప్రసాద్

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 04,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల అభిమానాన్ని చూరగొనేలా జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంపు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన మంత్రి సోమవారం కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ భవనంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ విజయ సారథి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయా శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు పూర్తిఅందేలా శ్రమించాలని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ప్రజలకు చేరువగా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలని సిఎం చంద్రబాబు నాయుడు తపన పడుతున్నారని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి ఆయా శాఖల లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అంతకు ముందు మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని, ముఖ్యంగా సమీక్షా సమావేశాలకు హాజరయ్యే ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచార నివేదికలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

**150 రోజుల్లో 150 మంచి పనులు**

మెగా డిఎస్‌సి ఫైలునుసుమారు 16,347 ఉద్యోగా భర్తీకి సిఎం చంద్రబాబు సంతకం చేశారని, 1 తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దే పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, రూ.5 లకే పట్టణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్‌ల ద్వారా భోజనం పెడుతున్నామని, 150 రోజుల్లో రోజుకు ఒక మంచిపని చేసేలా మంచి పథకాలు అందించారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రం 15 యేళ్లు వెనక్కు వెళ్ళిపోయిందని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ సుమారు రూ.97 కోట్ల దాకా ఉన్నాయని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వాటిని చెల్లించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరచడానికి మనమందరం కలసికట్టుగా పని చేయాలన్నారు. ఎంపి బి.కె.పార్థసారథి మాట్లాడుతూ, 2014 నుండి 2019వరకు అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న వివరాలను తెలపాలని పలుశాఖల అధికారులను కోరారు. అలాగే జిల్లాలో గత 5 సంవత్సరాల్లో జరిగిన పనలుకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఉన్నందున వాటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్‌మంత్రిని కోరారు. జిల్లాలో బిందు సేద్యం ద్వారా రైతులకు నాణ్యమైన వస్తువులను అందజేయాలనిన్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీల్లో అవినీతి అక్రమాలు జరిగాయని, సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిశీలించి పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాటాల్డఉతూ, మడకశిరనియోజకవర్గం జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతమని, ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఉన్నందున వాటిని సత్వరమే భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖకు సంబంధించి తన నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య ఉందని, గత నాలుగు సంవత్సరాలుగా రైతులు ట్రాన్స్‌ఫార్మర్లకొరకు డబ్బులు చెల్లించినప్పటికీ సరఫరా కాలేదని ఈ అంశంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో హౌసింగ్, టిడ్కో ఇళ్ళకు సంబంధించి సమస్యలున్న కారణంగా వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఓలు సువర్ణ, మహేష్, రమేష్, ఆనంద్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఆర్‌డీఏ అధికారులతో సీయం నారా చంద్రబాబునాయుడు సమీక్ష

**-పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**



సీయం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త**

రాష్ట్ర సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రరాజధాని అమరావతిపై సీఆర్‌డీఏ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సంబంధిత మంత్రి నారాయణతో పాటు ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావులకేశవ్ హాజరయ్యారు. అమరావతిను అభివృద్ధి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా సమీక్షలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలియ వచ్చింది.

# భయపడే ప్రసక్తే లేదు..

**- ప్రజా వాణి వినిపిస్తాం.. : అనంత వెంకటరామిరెడ్డి**

**- ఇది చేతకాని.. విఫలమైన.. మోసం చేసే ప్రభుత్వం**

**- మాజీ ఎమ్మెల్యే పిజెఆర్ సుధాకర్‌బాబు**

**అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, అనగదొక్కాలని చూసినా వైసీపీ శ్రేణులు భయపడే ప్రసక్తి లేదని, ప్రజావాణిని వినిపించి తీరుతామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వైసీపీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా లోకేస్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వైసీపీ శ్రేణులు, సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. బంతి ఎంత బలంగాకొడితే అంత బలంగా పైకి లేస్తుందన్న రీతిలో ప్రతిపక్షాన్ని ఎంత అణగదొక్కాలని చూస్తే అంత బలంగా లేస్తామని స్పష్టంచేశారు. సూపర్‌సిక్స్ హామీల అమలులో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. విదేశాల్లో కూడా లోకేష్ రెడ్‌బుక్ థర్డ్ చాప్టర్ ఓపెన్ చేస్తామని చెప్పడం బ్లాక్‌మెయిల్ చేయడమే నన్నారు. ప్రజల తరుపున కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాడుతామన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత

రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే పిడి యాక్ట్ పెడతామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అన్నారు. వైసీపీ తరుపున 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రజల గొంతును బలంగా వినిపిస్తామని స్పష్టం

మిగతా 2 లో...

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

**- పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రశంస -జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ**



క్షేత్రస్థాయి సిబ్బందిని సన్మానించిన దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 4 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్‌ఓ ఏ.మలోల, ఆయాశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 383 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎంపిడిఓలు, మండల నోడల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లను అందచేశారు. నవంబర్ 1న జిల్లాలోని పామిడి మండలంలో 98.29 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపిడిఓ తేజోష్ణ, పామిడి మండలం ఉత్తమ పర్యవేక్షణ, చెల్లింపుల పర్యవేక్షణకు సంబంధించి మండల నోడల్ అధికారి, చేనేత జౌళిశాఖ ఏడి పి.శ్రీనివాసరెడ్డిని, వంద శాతం పెన్షన్లు పంపిణీ చేసిన గుత్తి మండలం కరిడికొండ సచివాలయం ఏఎన్‌ఎం ఆర్.సునితమ్మ, అలాగే అత్యధిక (88 శాతం)పెన్షన్లను అందించిన బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సి.సాయికిరణ్‌లను శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్లను అందచేశారు. ఉత్తమంగా పనిచేసిన అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ వెంకటసుబ్బయ్య, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు,

మిగతా 2 లో...

## రాష్ట్ర హోం మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



హోం మంత్రికి స్వాగతం పలుకుతున్న బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, నవంబర్ 4 ప్రభాతవార్త**

నగరంఒలని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న అలెగ్జాండర్ హోటల్‌లో సోమవారం సాయంత్రం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనితకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హోం మంత్రి దృష్టికి నియోజకవర్గ పరిధిలోని పోలీసు స్టేషన్‌లలో పోలీసు అధికారులకు వాహనాలు కొత్తవి మంజూరు చేయాలని,, స్టేషన్ సామాగ్రి కొరకు ఇచ్చు నిధులు పెంచాలని, జనాభాకు తగ్గట్టుగా అదనపు పోలీసులను కేటాయించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు. అలాగే మహిళా పోలీసుల సంఖ్యను కూడా పెంచాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట టిడిపి నాయకులు బండారు కిన్నెర శ్రీ, సిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డు చూసి ఏపికి రావాలంటేనే ప్రజలు భయపడేవారు

**- ఐదేళ్ల ప్రజల బాధలకు చంద్రబాబు విముక్తికల్పించారు - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**




రోడ్లను వేయిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త**

గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయితీ నుంచి తగరకుంట వెళ్లేమార్గంలో గుంతలు పడ్డ రోడ్లకు మిషన్‌పాత్ హోల్స్ ప్రీ క ఆర్యక్రమంలో భాగంగా మరమ్మత్తులు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం పరిశీలించారు. రోడ్లు ఎంత మేర దెబ్బతిన్నాయి. పనులు ఎలా జరుగుతున్నాయన్న దానిపై ఆరా తీశారు. మరమ్మత్తు పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ రోడ్డు మార్గంలో వాహనాలు వెళ్లాలంటే గుంతలు రోడ్డు చూసి జంకే వారన్నారు. కేవలం ఇది ఒక్క రోడ్డు మాత్రమే కాదని, రాష్ట్రంలోచాలా ప్రాంతాల్లో రహదారులు ఇలానే ఉన్నాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 860 కోట్లతో మిషన్ పాత్ హోల్స్ ప్రీ ఏపి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రస్తుతం రోడ్ల మరమ్మత్తుల చేస్తుండటంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. గత ప్రభుత్వంలో లాగా ప్రజా సమస్యల్ని గాలికొదిలేయలేదన్నారు. ఈప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలు తీర్చడంలో కూడా ముందుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారి కాటమయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, మాజీ ఎంపిపి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, ఎస్ఎం బాషా, కొత్తకోట ఖాసీం, వెంకటరాముడు, బోయపాటిబాలప్ప, కనకల పాటికరుణాకర్, దబ్బర కొండయ్య, సుధాకర్, ఉప్పర ఆది, తలారి పోతులయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితకు అనంతపురం నగరంలో ఘన స్వాగతం

**- హోం మంత్రి హోదాలో తొలిసారి జిల్లాకు వచ్చిన అనితకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



హో మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త**

ఏపి హోంమంత్రి వంగలపూడి అనితకు అనంతపురం నగరంలో ఘన స్వాగతం లభించింది. డిఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురంకు వచ్చిన ఆమెకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. హోటల్ అలెగ్జాండర్ వద్ద ఆమె పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి హోం మంత్రి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం హోటల్‌లో హోం మంత్రితో ఎమ్మెల్యే దగ్గుపాటి సమావేశమయ్యారు. అనంతరం నగరంలో శాంతి భద్రతలతోపాటు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో అలెగ్జాండర్ హోటల్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

02ATP27_02ATP27.qxd 04-11-2024 PM 11:00 Page 1



## సాగునీటి సంఘాల చెరువులకు ఎన్నికలు

**బెలుగుప్ప, నవంబర్ 4 ప్రభాతవార్త**


ఎన్నికల గురించి మాట్లాడుతున్న ఇరిగేషన్ ఎన్నికల అధికారి, తహశీల్దారు

మండల పరిధిలో గంగవరం, సీర్పి, శ్రీరంగాపురం, సాగునీటి సంఘాల చెరువులకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇరిగేషన్ ఎన్నికల అధికారి సుధాకర్, తహశీల్దారు శర్మిల పత్రికా విలేకర్లతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎన్నికల అధికారి సుధాకర్ మాట్లాడుతూ.. ఈ గ్రామాలలో ఆ చెరువులకు సంబంధించిన ఆయకట్ట రైతులకు సంబంధించిన రైతులకు ఎన్నికలు నిర్వహిస్తామని ఆ గ్రామాల్లో నివశించే రైతుల వివరాలను 10వ తేది వివరాలను సేకరించి 13వ తారీఖు ఫైనలైజ్‌గా చేస్తామని తెలిపారు. చెరువలకు సంబంధించి రైతులకు చెరువు కట్ట మండల ప్రెసిడెంట్‌గా, ఉప సర్పంచు మిగతా వారిని సభ్యులుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## బ్రహ్మసముద్రం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రకుమార్

**బ్రహ్మసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త**


బాధ్యతలు స్వీకరిస్తున్న నరేంద్రకుమార్

బ్రహ్మసముద్రం నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా సోమవారం నరేంద్రకుమార్ బాధ్యతలు స్వీకరించారు. గుంతకల్లు నియోజకవర్గం కసాపురం పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై బ్రహ్మసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఎస్సై నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలు కాపాడుతానని అన్నారు.

## వాలీబాల్ క్రీడలలో సత్తాచాటిన యాటకల్లు విద్యార్థులు

**శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**


వాలీబాల్ క్రీడలలో సత్తా చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో న్యూటౌన్ బాయ్స్ కళాశాల ప్రాంగణంలో అనంతపురం సత్యసాయి జిల్లాల ప్రాతిపదికన నిర్వహించిన అండర్-14 వాలీబాల్ క్రీడలలో శెట్టూరు మండలం యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిపి క్రీడాకారులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా అండర్-14 బాలుర విభాగంలో బోయ ఈశ్వర్ అండర -14 బాలికల విభాగంలో గొల్ల ఇందు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 9, 10, 11 తేదీలలో విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు అందు పాల్గొంటారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మన యాటకల్లు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు క్రీడాకారులను ఆశీర్వదించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణీ రాజును అభినందించారు.

## రైతులకు పెట్టుబడిసాయం రూ.20 వేలు అమలు చేయాలి

**లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త**


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించారు. అయితే గత ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ఊసేలేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, మండల రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణ సోమవారం సచివాలయంలోని కార్యదర్శి రమేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ సత్యసాయి జిల్లాల్లో కరువు పరిస్థితి నెలకొందని, రైతులు తీవ్రంగా నష్టపోయారని దాదాపు 12 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసిందని రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే అందించాలని వారు డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు జయచంద్రారెడ్డి, ఎస్. వెంకటేశులు, శ్రీరామప్ప, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్‌కు సహాయ సహకారాలు అందిస్తాం

**లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త**


కోడిపల్లి సర్పంచు మంజునాథ్‌ను సన్మానిస్తున్న పాత్రికేయులు

లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి కోడిపల్లి సర్పంచు మంజునాథ్ 20 వేలు, కోడిపల్లి సీనియర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచు జయకృష్ణారెడ్డి 10 వేలు, కోడిపల్లి వైసిపి నాయకులు శంకర్‌రెడ్డి 10 వేల రూపాయలు, లక్ష్మినారాయణరెడ్డి 10వేలు, సింగిల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి 10 వేలు, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి 10 వేల రూపాయలు అందచేసి తమవంతు సహాయ సహకారాలు అందించారు. నిర్మాణం పర్తయ్యేదశలో తమవంతు జ్ఞాపకంగా సామాగ్రి అందచేస్తామని తెలిపారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## నడి రోడ్డుపై గుంతలు పూడ్చండి

**తాడిమర్రి, నవంబర్ 4 ప్రభాతవార్త**

తాడిమర్రి మండలంలో నడి రోడ్డుపై విపరీతంగా గుంతలు ఏర్పడ్డాయని వాహనాల రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా ఉంది. ఈ సందర్భంగా తాడిమర్రి మండలం నిడిగల్లు, నార్సింపల్లి, కునుకుంట్ల, పెన్నదరి తదితర గ్రామాలకు వె ళ్లే రోడ్లన్నీ 10 ఏళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో పాదచారుల అగచాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనాలు అదుపుతప్పి కిందపడి గాయాలపాలు అవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన రోడ్ల పునర్నిర్మాణం కార్యక్రమంలో తాడిమర్రిరోడ్లను మరమ్మత్తు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రాష్ట్ర మహాసభలను జయంప్రదం చేయండి

**రాయదుర్గం, నవంబర్ 04 ప్రభాతవార్త:**



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఈ నెల 27,28, 29,30వ తేదీల్లో విజయనగరంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలను జయప్రదం చేయాల ని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శశికుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసభల గోడపత్రికలను ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ పరాయి వలసవాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్‌సింగ్ రాజ్ గురు సుగుదేవ్ ఆశయాల సాధన కోసం ఏర్పాడినటువంటి అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్)రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10శాతం, రాష్ట్రబడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని, గత కొన్ని దశాబ్దాలుగా పోరాడుతఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నెరేత్తినట్టు వివరిస్తున్నారని, తక్షణమే కేంద్ర బడ్జెట్లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలలో భాగంగా అనంతపురం జిల్లా సెంట్రల్ యూనివర్శిటి కడప ఉక్కు పరిశ్రమ, పెట్రోలియం యూనివర్శిటిలకు నిధులు కేటాయించాలని తెలిపారు. నేను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్రమోడి మాటలు ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ఉద్యోగ ఉపాధి కల్పన ఊసులేదని అందుకే ఏఐఎస్ఎఫ్ బిజెపి మతోన్మాద కాషాయకారణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకం అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పాతబడినటువంటి భవనాలకు నూతన భవనాలు నిర్మించి పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. జిల్లాలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గురుకుల, కేజీబివి పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు తరలివచ్చి ఈ నిర్మాణ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉత్సాహంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**-పోటాపోటీగా సభ్యత్వ నమోదు-40వేలు దాటిన సభ్యత్వాలు**

**కళ్యాణదుర్గం, నవంబర్ 4 ప్రభాతవార్త**


తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు,ప్రజలు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపు మేరకు నియోజకవర్గవ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పోటీపడి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రథమస్థానంలో ఉండాలని, కనీసం నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలను నమోదు చేయాలని ఎమ్మెల్యే కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అయన వారం రోజులుగా వైరల్ ఫీవర్‌తో అందుబాటులో లేకున్నా కార్యకర్తలే నాయకులై సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్నారు. గతంలో ముఖ్యనాయకుడు సభ్యత్వ నమోదుకు అయ్యే వ్యయాలను భరించేవారు. అయినా అంత ఉత్సాహంగా సాగేవి కాదు, కార్యకర్తలు,ప్రజలు కూడా సభ్యత్వం పార్టీవారే చేసుకుంటారనే భావనలో ఉండేవారు. అయితే సభ్యత్వం తీసుకునే వారికి కూడా బాధ్యత ఉండాలని సభ్యత్వ నమోదు రుసుమును ఎవరికివారే భరించే విధంగా పిలుపునివ్వడంతో పాటు వంద రూపాయల సభ్యత్వంతో రూ.5లక్షల ప్రమాదబీమా, రూ.10వేలు మట్టిఖర్చులకు వర్తిస్తుందని, అంతేకాకుండా సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల పిల్లలకు విద్యలో ప్రోత్సాహం లాంటి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో ప్రజలు కూడా ఎవరికివారు వంద రూపాయలు చెల్లించి సభ్యత్వాలు చేసుకోవడం ఈ సంవత్సరం విశేషం. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు అధ్వర్యంలోనే కాకుండా గ్రామ,వార్డుస్థాయిల్లో కూడా బాధ్యులుగా ఉన్న వారు పగలు,రాత్రి తేడా లేకుండా ఇంటిఇంటికీ వెళ్లి సభ్యత్వ నమోదులో రేసులోలాగా పరిగెత్తుతున్నారు. అందరికంటే తాను ఎక్కువ సభ్యత్వాలు చేసి, ఎమ్మెల్యే సురేంద్రబాబు చేత ప్రశంసలు అందుకోవాలనే తరహాలో సభ్యత్వ పరుగుపందెంలాగా గ్రామాల్లో పరుగుపెడుతున్నారు. ఓటరు లిస్టులు చేతబట్టి ఏ ఇంటిలో టిడిపి సానుబూతిపరులు ఉన్నారో గమనించి ఎవరినీ వదలకుండా సభ్యత్వ నమోదులో ముందుకు సాగుతున్నారు. తొలి రోజుల్లో మందకొడిగా సాగినా ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపుతో అయన మాటే శాసనంగా కార్యకర్తలు, నాయకులు సభ్యత్వంలో అలుపెరగని రీతిలో గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇదే తరహాలో సభ్యత్యాలు సాగితే ఎమ్మెల్యే టార్గెట్ 50వేల సభ్యత్వాలను కూడా మించిపోయినా ఆశ్చర్యం లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అందుబాటులో లేకపోయినా తనయుడు యశ్వంత్, మేనల్లుల్లు ధర్మతేజ,అవినాష్ బృందం గ్రామీణస్థాయిలో కార్యకర్తలను, నాయకులను ఉత్సాహపరుస్తున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షు టిజిఆర్‌ను కలిసిన బిటిపి గోవిందు

**గుమ్మఘట్ట, నవంబర్ 04 ప్రభాతవార్త:**


రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు టిజిఆర్ సుధాకర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బిటిపి గోవిందు

రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు టిజిఆర్ సుధాకర్ బాబు అనంతపురం జిల్లాకు మొట్టమొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు. ఈ సందర్భంగా ఆయనతో చర్చిస్తూ రాయదుర్గం నియోజకవరనగంలో దళితుల బాగున్నతులు పరిస్థితి ఏ విధంగా ఉందని, దళిత కార్యకర్తలు అందరూ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్‌బాబు రాయదుర్గం నియోజకవర్గంలో దళితులందరూ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగినట్లు ఆయన తెలిపారు.

## విహారయాత్రకు టిడిపి కౌన్సిలర్లు

**-జతగా వైసిపి కౌన్సిలర్లు కూడా**
**-నేడు చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్**
**-డిఇ రమేష్ ఏకగ్రీవ ఎన్నిక ఖాయం**



యాత్రకు బయలుదేరుతున్న టిడిపి, వైసిపి కౌన్సిలర్లు

**హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ పీఠం తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకునేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఇక్కడి నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు, వైసిపి నుండి చేరిన మరికొందరు కౌన్సిలర్లు మొత్తం 20 మందికిపైగా విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. కాగా మంగళవారం చైర్మన్ ఎన్నికకు స్థానిక ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిసింది. 30 మంది వైసిపి కౌన్సిలర్లు ఆ పార్టీ నుండి గెలుపొందినప్పటికీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో ఇక్కడ మున్సిపల్‌చైర్మన్ గిరి టిడిపి వశం కానుంది. చైర్మన్ అభ్యర్థి సీనియర్ కౌన్సిలర్ రమేష్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి మహాప్రభో

**-అర్ధనగ్న ప్రదర్శనతో మున్సిపల్ కార్యాలయం ముందు భిక్షాటన**

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త**


నిరసన తెలుపుతున్న దృశ్యం


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తక్షణమే కమీషనర్, పాలకవర్గం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే దశల వారిగా ఆందోళన పోరాటాలు చేపట్టి నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి కూడా వెనుకాడబోమని శివ అధ్యక్షతన గుడి దగ్గర నుండి అర్ధనగ్న ప్రదర్శనతో మున్సిపల్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి అచ్యుత్‌కుమార్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ కళ్యాణదుర్గం అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు 2024 ఫిబ్రవరిలో హెల్త్ అలవెన్స్ బకాయి వుందని అదేవిధంగా అక్టోబర్ నెల జీతం కూడా కార్మికుల ఖాతాలో జమ అవ్వలేదని కార్మికులందరికి ఈపిఎఫ్, ఈఎస్ఐల్లో వున్న తప్పులను సవరించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, మెనూ పద్ధతిలో కార్మికులందరికి సకాలంలో పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వాలని, పెరిగిన పట్టణ విస్తీర్ణం, జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కార్మికుల మీద పడుతున్న అదనపు పనిభారం తగ్గించాలని, కార్మికులకు ప్రతి నెలా సక్రమంగా వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించి ఎక్స్‌గ్రేషియా, డెత్ బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలని, కార్మికులందరికి ఇళ్లు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేయాలని అలా చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా వున్న మున్సిపల్ కార్మికులందరినీ కళ్యాణదుర్గంకు తరలించి మెరుపు సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో భిక్షాటన చేశారు. కమీషనర్ వంశీకృష్ణ వెంటనే స్పందిస్తూ కార్మికుల జీతాలు మూడు రోజుల్లో పడేవిధంగా చేస్తామని మిగిలిన సమస్యలన్నింటి గురించి, కార్మికుల ఇళ్లు ఇళ్ల స్థలాల గురించి అధికారులు, పాలకవర్గంతో చర్చించి దశల వారిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఒన్నూరుస్వామి, వెంకటేశులు, తిమ్మప్ప, అలివేలమ్మ, యల్లక్క, తదితర కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్, బాల్‌బ్యాడ్మింటన్‌లలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**బుక్కపట్నం, నవంబర్ 04, ప్రభాతవార్త**


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు దృశ్యం

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్, బాల్‌బాడ్మింటన్ క్రీడలలో బుక్కపట్నం విద్యార్థులు రాష్ట్ర స్థాయిక ఎంపికైనాట్లు ప్రధానోపాధ్యాయులు కె.జగదీశ్ తెలిపారు. అక్టోబర్ 30న ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ సిమ్మింగ్ పోటీలలో అండర్ 19కు గోవర్ధన్, మంజునాథ్, అండర్ 17లో ధనుంజయలు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి వెళ్ళినట్లు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిపోటీలు నవంబర్ 5 నుండి 7వ తేదివరకు నరసరావు పేటలో జరుగుతాయని, అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయికి వెంకటసారి 8వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు అన్నమయ్య జిల్లా ములకలచెరువులో జరుగుతాయని పిడి నాగరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కె.జగదీష్ అభినందించారు. వీరిని శ్రీసత్యసాయి జిల్లా ఎపిపిఆర్ అధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఒ అశోక్‌కుమార్, ఆర్టీసి ఆర్ఎం సుమంత్, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సర్వే ఏడి రూప్లనాయక్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణచౌదరి, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తిక మాస పూజలు

**తాడిమర్రి, నవంబర్ 4 ప్రభాతవార్త**

కార్తిక మాసం పురస్కరించుకుని తాడిమర్రి మండలంలో సోమవారం శివాలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ సందర్భంగా తాడిమర్రిలోని పురాతన కాలం నాటి శివాలయంలో శివలింగానికి అర్చకులు మామిళ్లపల్లి విక్రమార్కస్వామి అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం కుంకుమార్చన అష్టోత్తర శతనామావలి, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారికి ఫల పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమార్క స్వామి భక్తులకు కార్తిక మాసం విశిష్టతను, ప్రత్యేకతను భక్తులకు తెలియజేశారు. మండలంలోని నిడిగల్లు, పుల్లప్పల్లి, ఏకపాదంపల్లి, ఆత్మకూరు, కోనమల్లేశ్వరస్వామి శివలింగాలకు, ఆంజినేయస్వామి విగ్రహాలకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**కనగానపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. గత వారం క్రితం ఆర్డిటి స్టేడియంలో జరిగినటువంటి అండర్-14 అథ్లెటిక్ విభాగంలో రేవంత్ లాంగ్ జ ంప్, హర్షా హై జంప్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక కాడం జరిగింది. ఈ నెల ఏలూరు జిల్లాలో 6వ తేది నుంచి 7వ తేది వరకు జరిగే అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పిఈటి మాధవరాజు, ఉపాధ్యాయులు కె.ఆంజినేయులు, బాబ్జాన్, విజయ్‌లు అభినందించారు.

## పోతుకుంట చెరువులో జలహారతి కార్యక్రమం నిర్వహించిన పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, నవంబర్ 4 ప్రభాతవార్త**


జలహారతి నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్ తదితరులు

ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండి మరువపారుతున్నసందర్భంగా పోతుకుంట గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు మరువవద్ద నిర్వహించిన జల హారతి కార్యక్రమంలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తోపాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, అంతేకాకుండా వర్షాలు కూడా సకాలంలో కురిసి, రైతులందరికీ మంచి జరిగిందని నాయకులు అన్నారు. అన్ని మండలాల్లో చెరువులు పూర్తిగా నీటితో నిండి నిండుకుండలా ఉన్నాయని రైతులకు ఇది ఎంతో మంచి తరుణమని ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలి బూడిదైన వ్యవసాయ సామాగ్రి

**శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**


వ్యవసాయ సామాగ్రికి నిప్పు పెట్టడంతో బూడిదైన దృశ్యం

శెట్టూరు మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన రైతు తిమ్మన్న చౌదరికి సంబంధించిన, వ్యవసాయానికి, ఉపయోగిస్తున్నటువంటి బిందు, తుంపెర సేద్యానికి సంబంధించిన వస్తువులు, పంట పూర్తి కావడంతో వాటిని వస్తువులను తన పొలంలోని భద్ర పరిచారు. దీనిని గమనించిన ఆకతాయిలు నిప్పు పెట్టడంతో వస్తువులు పూర్తిగా కాలి బూడిదైపోయాయి. రైతు మాట్లాడుతూ.. తనకు దాదాపు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని, తనకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం

**శెట్టూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**


సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు శెట్టరు మండలం యాటకల్లు గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత ఉత్సాహంగా పాల్గొని గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, యాటకల్లు నాయకులు మారుతి కుమార్, సీనియర్ నాయకులు టైలర్ వీరప్ప, యానిమేటర్లు సునీతమ్మ, కృష్ణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేష్ చాకలి పరమేస్ సేన తిప్పేస్వామి ఈడు అశోక్ మంగంపల్లి గోవిందా,రాములు పాల్గొన్నారు.

## భయపడే ప్రసక్తే లేదు..

**మొదటిపేజీ తరువాయి...** చేశారు. ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు పిజిఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. రోజుకొక ఎపిసోడ్ తెస్తున్నారని, ఎన్ని ఎపిసోడ్‌లు తీసుకొచ్చినా ఎన్ని వేషాలు వేసినా హామీలను అమలు చేసే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఇది చేతకాని ప్రభుత్వం, ఇది విఫలమైన ప్రభుత్వం, ఇది ప్రజలను మోసం చేసే ప్రభుత్వం అంటూ విమర్శించారు. రెడ్ బుక్ పేరిట భయపెట్టాలని చూస్తే భయపడే ప్రసక్తే లేదని, తాను కూడా పుస్తకాలను రెడీ చేస్తున్నామని, ఇప్పుడు భయపెడుతున్న వారి పేర్లు అందులో ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీదే అధికారం అని ఆయన స్పష్టం చేశారు. దళితులపై దాడులు అధికమయ్యాయని విమర్శించారు. చంద్రబాబు ఎప్పుడూ ఒంటరిగా గెలిచిన చరిత్ర లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో శింగనమల వైసీపీ సమన్వయ కర్త రామాంజినేయులు, నగరమేయర్ మహ్మద్ వసీం, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, నరసింహులు, కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ, కమల్‌భూషణ్, సైఫుల్లా బేగ్‌లతోపాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

04ATP04_04ATP04.qxd 04-11-2024 PM 11:27 Page 1



# కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

**-జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్**
**-ప్రజా ప్రతినిధులు, పాతఊర్టనాయకులకు మంత్రి సూచన**

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 04,ప్రభాతవార్త

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి పాటుపడాల్సిన అవసరం ఉందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో కూటమి నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, అంతర్గతంగా ఎన్ని సమస్యలున్నా సమైక్యంగా కూటమి నాయకులు ముందుకుసాగాలన్నారు. పార్టీ సభ్యత్వం మొదలుకొని సంక్షేమం అభివృద్ధి దిశగా జిల్లానుముందుకు తీసుకెళ్ళాలని, పార్టీ కోసం ప్రారంభం నుండి శ్రమించిననాయకులు, కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తామన్నారు. జిఆల్ల టిడిపి అధ్యక్షులు అంజినప్ప మాట్లాడుతూ, రెడ్‌మార్క్ ఉన్న అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తున్నారని, ఎంపి పార్థసారథి మాట్లాడుతూ, విఆర్ఓ ఉన్న వారికి పోస్టింగ్‌లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, అర్హులైన రైతులకు విద్యుత్ పరికరాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్, సవిత, ఎంపి బికె పార్థసారథి, కదిరి, పుట్టపర్తి, మడకశిర ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పల్లె సింధూర రడెడ్డి, ఎం.ఎస్.రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి, అధ్య క్షులు టి.సి.వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, జనసేన జిల్లా ప్రధా న కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యద ర్శి సామకోటి ఆది నారా యణ తదితరలు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నా యకులు మాట్లా డుతూ, గత ప్రభు త్వం చివరి రోజుల్లో అప్పటి ఎమ్మె ల్యేలు, వారి అను చరులు దొంగపట్టాలు తయా రుచేయించుకున్నారని, గతంలో కొందరు తహశీల్దార్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఫిర్యాదు చేశారు. మండలాల పరిధి లో తెదేపా, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలకు చౌకధాన్యపు డిపోలు, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు లాంటి వాటిలో న్యాయం చేయాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడూత, గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలో అక్రమాలు నమోదయ్యాయని వాటిని సరిచేయాలని కోరారు. అదే విధంగా పలువురు, నాయకులు తమతమ అభిప్రాయాలను, ఫిర్యాదులను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.



నాయకులతో సమీక్షిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యప్రసాద్

# అసంపూర్తిగా ఉన్న రైల్వే వంతెనలను సత్వరం పూర్తి చేయాలి

**బెంగళూరులో నైరుతి రైల్వే విభాగం ముఖ్యకార్యనిర్వహణ అధికారి అజయ్‌శర్మకు వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, నవంబర్ 04 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే వంతెనలను సత్వరం పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యుడు కాలవ శ్రీనివాసులు రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం బెంగళూరులో నైరుతి రైల్వే విభాగం ముఖ్య కార్యనిర్వహణ అధికారి అజయ్‌శర్మను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలో అనంతపురం-కణేకల్లు రహదారిపైన రెండు రైల్వే వంతెనల పనులను ప్రారంభించిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. సదరు రెండు వంతెనలు అర్ధాంతరంగా ఆగిపోయిన కారణంగా ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో రెండు వంతెనలకు అయ్యే ఖర్చు రైల్వే శాఖ భరించాలని కాలవ కోరారు. రెండు వంతెనలు పూర్తి అయితే రాయదుర్గం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తొలిగిపోతుందన్నారు. కావున సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. రాయ దుర్గం-గొల్లపల్లి రోడ్డులో కూడా రైలు వంతన నిర్మా ణం అవసరం ఉందన్నారు. ఈ పనులకు కావాల్సిన నిధులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో మం జూర య్యే విధంగా ప్రతి పాద న లు రైల్వే బోర్డుకు పంపాల ని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రైల్వే ముఖ్య పాలనాధికారితో జరిగిన సమావేశంలో రైల్వే చీఫ్ ఇంజినీర్ సరోజ్, డిప్యూటి చీఫ్ ఇంజినీర్ మూర్తిరాజ్‌లు పాల్గొన్నారు.


ముఖ్య కార్యనిర్వహణ అధికారి అజయ్ శర్మతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

# కంబదూరు మల్లేశ్వరస్వామి ఆలయానికి కార్తిక శోభ

**- కార్తిక మాసం మొదటి సోమవారం కావడంతో రద్దీఆ మారిన ఆలయం**
**- కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్న భక్తులు**


మల్లేశ్వరస్వామి మూల విరాట్






కార్తిక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

కంబదూరు, నవంబర్ 4 ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో కంబదూరు పురాతన మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులు, పర్యాటకులతో రదీగా మారింది. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయంలో కార్తిక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయం సందడి వాతావరణం నెలకొంది. ఆనవాయితీగా వస్తున్న కార్తిక మాసం పూజా కార్యక్రమంలో భాగంగా మధు, గీతమ్మ, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానంగా వారు ఆలయాన్ని పుష్పాలతో అలంకరించారు. కార్తిక మాసంలో శివాలయంలో దీపారాదన చేస్తే మంచి జరుగుతుందని ఇక్కడ భక్తుల విశ్వాసం.

# గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ విభాగాన్ని నిర్వీర్యం చేశారు

**- సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని, సీఎంఆర్‌ఎఫ్ విభాగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతివారం, ప్రతిజిల్లాకు ఎంత అవసరం ఉంటే అంత మేరకు సీఎంఆర్‌ఎప్ విభాగం నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇటీవల శస్త్ర చికిత్సలు చేయించుకున్న పలువురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అర్బన్ కార్యాలయంలో మొత్తం 7 మందికి 8 లక్షల 71 వేలరూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం విషయంలో చంద్రబాబు ఆర్థిక భారం చూడటం లేదన్నారు.ఇప్పటికే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని, దీపావళి కానుక దీపం పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటికి 3 ఉచితంగా గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయలన్నదే చంద్రబాబు లక్ష్యమని, గతంలో కూడా ఆయన ప్రతి ఇంటికి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్ ఓబుళనాయుడు, టైలర్ శీనా, సిరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అంజదేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

# జర్నలిస్టుల సమస్యలపై మంత్రి సత్యప్రసాద్‌కు వినతి

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం జిల్లా పర్యాటనకు తొలిసారిగా కలసి మంత్రిని ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, ఐజెయు కౌన్సిల్ మెంబర్ ఎ.శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్‌మీడియా విభాగం అధ్యక్షులు హరికృష్ణలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రికి వినతిస్తూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, ఎన్నికల మ్యానిఫెస్టో మేరకు జర్నలిస్టులకు గృహ నిర్మాణ అంశం వేగవంతం అయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటుకు చేయూతనివ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలో ఉచిత విద్య అమలుచేయాలని, గతంలో జర్నలిస్టులపై బనాయించిన అక్రమ కేసులు రద్దు చేయాలని, జర న్లిస్టుల బద్రతకు శ్రీసత్యసాయి జిల్లాలో అటాచ్ కమిటీ ఏర్పాటు చేయాలని, సుదీర్ఘకాలం పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు లకు పెన్షన్ విధానం అమలు చేయాలని, జిల్లాలో పుట్టపర్తి, హిందూపురం, ముదిగుబ్బ తదితర ప్రాంతాలలో జర్నలిస్టులకు ఇంటిపట్టాల అంశంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యప్రసాద్ త్వరలోనే ప్రధాన్యత క్రమంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


జర్నలిస్టుల సమస్యలపై మంత్రి సత్యప్రసాద్‌కు వినతి

# ప్రముఖులను కలసిన ఎస్‌పి

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పర్యాటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంపు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను జిల్లా ఎస్.వి.వి.రత్న సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. అలాగే అనంతపురం జిల్లాకు విచ్చే సిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర శా ంతిభద్రతల ఐజి సి.హెచ్ శ్రీకాంత్‌ను శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి వి.రత్న మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.


మంత్రి సత్యప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న


హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర శాంతి భద్రతల ఐజి సి.హెచ్.శ్రీకాంత్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్‌పి వి.రత్న

# పిహెచ్‌సి, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలి - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 4 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్ సిలు, ఏరియా ఆసు పత్రుల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరె న్స హాల్‌లో జిల్లాలోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని చోట్ల ఇంటర్నల్‌రోడ్లు, సివిల్ వర్కులు, తాగునీటి ఏర్పాట్లు, కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం, ఐఇసి యాక్టివిటీల అమలు, సిటిజన్ చార్ట్ ఏర్పాటు, బయోమెడికల్ స్టోరేజ్ పాయింట్ పవర్‌సప్లై మీటర్ కనెక్షన్స్ సూచిక బోర్డుల ఏర్పాటు లాంటి అన్ని సదుపాయాల కల్పన చేపట్టాలన్నారు. పిహెచ్‌సిలు, పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు లాంటి అన్ని సదుపాయాల కల్పన చేపట్టాలన్నారు. పిహెచ్‌సి లు, సిహెచ్ సిలు, యుపిహెచ్ సిలు, ఏరియా ఆసుపత్రుల ముస్కా న్, లక్ష్య, ఎన్కోర్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎన్ఏబిహెచ్ సర్టిఫికెట్లు, సాధన కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఎన్‌హెచ్ఎం డిపిఎంఒ రవిశంకర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, వైద్యశాఖ క్వాలిటీ మేనేజర్ స్టీఫెన్, ఏపిఎంఎస్ఐడిసి ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ


హాజరైన అధికారులు

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

**సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ**

ఆత్మకూరు నవంబర్ 4 ప్రభాతవార్త

రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలయ్యాయని రైతులను నిర్లక్ష్యం చేస్తూ వట్టి వాగ్దానాలతో నట్టేటముంచుతున్నాయని మండిపడ్డారు.సోమవారం సిపిఐ పార్టీ నాయకులు కరువు మండలంగా ఆత్మకూరును ప్రకటించాలని కోరుతూ ధర్నాకు పిలుపునిచ్చారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ లక్ష్మినాయక్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంట సహాయం 20 వేలు రూపాయులు చేస్తామని వాగ్దానం చేసిన ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.జిల్లాలో 14 వేల మంది రైతులకు సరైన పత్రాలు లేవని 22 కోట్లు రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.పంట భీమా ఇన్సూరెన్స్ కోసం రైతులు ప్రతి సంవత్సరం డబ్బులు చెల్లిం చిన,ఇన్సూరెన్స్ కంపెనీలు లాభాలు పొందుతున్నాయి గాని రైతులకు లాభం లేదన్నారు. పంట భీమా ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రభుత్వమే నడ పాలని డిమాండ్ చేశారు.రైతులు పం డించిన పంటలకు మద్దతు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామాంజినేయులు, నరస్వతి, ఓబులేసు, ఆదెవ్వ, గోపాల్‌నాయక్, తులసినాయక్,సంసర్దానప్ప,వెంకటేసునాయక్,తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఒను కలిసిన రెవెన్యూ సంఘం అసోసియేషన్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో సోమవారం నూతనంగా ఎన్నికైన కలెక్టరేట్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఒ ఏ.మలోలను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి.హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.భరత్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ వాణిశ్రీ, వైస్‌ప్రెసిడెంట్ లీలాకాంత్, తదితరులు పాల్గొన్నారు.


డిఆర్‌ఒను కలిసిన రెవెన్యూ సంఘం అసోసియేషన్

## బత్తలపల్లి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలి

**- సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి..**

ధర్మవరం, నవంబర్ 4 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలాన్ని కరువు మండలంగా జాబితాలో చేర్చాలని సత్యసాయిజిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలోని సాయి ఆరామ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో శ్రీరామ్, సునీత పాల్గొన్నారు. ముందుగా మంత్రి అనగాని సత్య ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులుగా నియమితులైన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు శాలువాతో సత్కరించారు. అనంతరం సొంత వ్యవసాయ క్షేత్రంలో పండిన సీతా ఫలం పండ్లను అందజేశారు. ఇతర ఎమ్మెల్యేలు, ఎంపి, జనసేన, బిజెపి నాయకులకు సీతాఫలం పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలోని సమస్యల్ని ఇన్‌చార్జ్ మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలోని మూడు మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చారని, కానీ నియోజకవర్గ ంలో మొత్తం అన్ని మండలాల్లోనూ తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నాయని ముఖ్యంగా ఈ ఖరీఫ్‌లో జులై, సెప్టెంబర్, మాసాల్లో తీవ్ర వర్షాభావం ఉంది అని, దీని వలన వేరుశనగ, కంది, ఇతర పంటలన్నీ ఎండిపోవడం జరిగిందన్నారు. ఊడలు దిగే సమయంలో వర్షం రాకపోవడంతో రైతులు వేసిన పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని బత్తలప్లి మండలాన్ని కూడా కరువు మండలాల జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# అనంతపురం ఆర్డీవోగా కేశవనాయుడు బాధ్యతలు

అనంతపురం, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారిగా కేశవనాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వార్త దినపత్రికతో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్‌లోని భూసమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గతంలో అనంతపురం జిల్లాలో పని చేశానని, జిల్లా సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. డివిజన్ పరిధిలో ఏ సమస్యలున్నా ప్రజలను తమను నేరుగా కలవాలని కోరారు. కలెక్టరు, జాయింట్ కలెక్టరు, తోటి సిబ్బంది, ప్రజల సహకారంతో డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.


అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం టిడిపి కార్యాల యంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లబ్దిదారులకు పంపిణీ చేశారు. 5 మందికి గాను 9,21,718 రూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాంకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, నాయకులు తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు


అరెస్టు చేసిన వారిని చూపుతున్న పోలీసులు

అనంతపురం, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి నుంచి నగదును స్వాధీనం చేసుకున్న ఘటన నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. సిఐ సాయినాథ్ కథనం ప్రకారం... నగర శివారులోని ఎన్.ఆర్. ఫంక్షన్‌హాల్‌లో బర్త్‌డే వేడుకల అనంతరం అక్కడే ఒకే గదిలో కూర్చుని పేకాట జూదం ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్ఐ రాంప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1.36 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు.